జయశంకర్ సార్ సేవలు మరువలేనివి

తన నివాసంలో జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో కమాండెంట్ సీ సన్నీ ఆధ్వర్యంలో ..



కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ సన్నశ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ రత్నావత్ గంగయ్యనాయక్

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్/కేపీహెచ్‌బీకాలనీ/అల్లాపూర్/కుత్బుల్లాపూర్/మూసాపేట/కొండాపూర్/జగద్గిరిగుట్ట, ఆగస్టు 6:తన జీవితాంతం తెలంగాణ కోసం పరితపించిన మహావ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని వివేకానందనగర్‌లోని తన నివాసంలో జయశంకర్ సార్ చిత్రపటానికి కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు చంద్రకాంత్, శ్రీనివాస్, ప్రసాద్, రాజేందర్, కాశీనాథ్, శ్రీకాంత్, శ్రీహరి, వెంకటేశ్, రామస్వామి, నిరంజన్, అశోక్, పద్మ పాల్గొన్నారు.

❖కేపీహెచ్‌బీ కాలనీ: జయశంకర్‌సార్ చేసిన సేవలు మరువలేనివని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు జనగాం సురేశ్‌రెడ్డి, జీఎల్ఎన్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, భాస్కర్‌నాయి, సురేందర్‌రెడ్డి, చెన్నారెడ్డి, త్రినాథ్, నాగిరెడ్డి, మస్తాన్, చైతన్య, నరేశ్ తదితరులున్నారు.

❖జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో జయశంకర్ సార్ చిత్రపటానికి రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వర్సిటీ కళాశాలలో ప్రిన్సిపాల్ జీవి నర్సింహారెడ్డి, పీఆర్‌వో ప్రసన్న, సీఆర్‌సీ చైర్మన్ పార్వతి, ఏ.గోవర్ధన్, కె. శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

❖ఓల్డ్ బోయిన్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొని జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు హరినాథ్, పిట్ల రాజు, పోచయ్య, శ్రీనివాస్, యాదగిరి, రాజుగౌడ్, బాలరాజ్, గణేశ్, మోహన్, సత్యనారాయణ, నాగేశ్, బాలరాజ్, లింగం, మహేశ్, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

❖అల్లాపూర్: జయశంకర్‌సార్ జయంతిని పురస్కరించుకుని అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ ప్రధాన కూడలి వద్ద ఉన్న జయశంఖర్ విగ్రహానికి బీఆర్ఎస్ ముఖ్యనేతలతో కలిసి కార్పొరేటర్ సబీహాబేగం పూలమలవేసి నివాళర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, పిల్లి తిరుపతి, రవీందర్‌రెడ్డి, సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

❖కుత్బుల్లాపూర్: జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ రత్నావత్ గంగయ్యనాయక్‌ల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మున్సిపల్ కమిషనర్ కె.శ్రీహరి, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

❖మూసాపేట: డివిజన్ పరిధి అంజయ్యనగర్ చౌరస్తాలోని జయశంకర్‌సార్ విగ్రహానికి మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.

❖కొండాపూర్: ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో కమాండెంట్ సీ సన్నీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గద్దర్, జయశంకర్‌కు ఘన నివాళి..

జగద్గిరిగుట్ట: నమ్మిన సిద్ధాంతాల కోసం గద్దర్, జయశంకర్ చేసిన కృషి గొప్పదని పలువురు నేతలు అన్నారు. జగద్గిరిగుట్ట ఔట్‌పోస్ట్ చౌరస్తాలోని జయశంకర్‌సార్ విగ్రహానికి కార్పొరేటర్ జగన్, అశోక్, శ్రీనివాసచారి, ప్రవీణ్, వీరాచారి హన్మంతు నివాళులర్పించారు.

❖పేద, బాధిత వర్గాల కోసం గద్దర్ ఉద్యమించిన తీరు మరువలేనిదని ప్రజాసంఘాల నేతలు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా జగద్గిరిగుట్ట లాస్ట్‌బస్టాపులో సమావేశం నిర్వహించి నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి, ఏఐటీయూసీ నేతలు ప్రవీణ్, దుర్గయ్య, రాములు, హరినాథ్, నాగేశ్ పాల్గొన్నారు.

జయశంకర్‌సార్‌కు నివాళులర్పిస్తున్న నేతలు

అంజయ్యనగర్‌లోని జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

❖వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వద్ద జయశంకర్ సార్ విగ్రహానికి కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు పూలమాలలువేసి నివాళులర్పించారు.

❖ మియాపూర్: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో జయశంకర్ సార్ విగ్రహానికి కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

❖వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వద్ద జయశంకర్‌సార్ విగ్రహానికి కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్సీ అపూర్వ చౌహాన్, డీసీలు రమేశ్, కృష్ణయ్య, సిబ్బంది

జయశంకర్‌సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం తదితరులు

జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, సురేశ్‌రెడ్డి, జీఎల్ఎన్ రెడ్డి తదితరులు

స్వచ్ఛదనం-పచ్చదనాన్ని విజయవంతం చేయాలి

కలెక్టర్ గౌతమ్ ఆదేశాలు

కొంపల్లి రాయల్‌పార్కును సందర్శించి పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్, చైర్మన్ శ్రీశైలం, కమిషనర్ శ్రీహరి

కుత్బుల్లాపూర్,ఆగస్టు6: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాలను పర్యటించారు. కొంపల్లిలోని ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ పార్కును సందర్శించారు. స్లమ్ ఏరియాల్లో స్వచ్ఛదనం పాటించడంతో పాటు వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్కులు, ఇతర బహిర్గత ప్రదేశాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు అవసరంగా ఉపయోగించాలని, విస్తృతంగా మొక్కలు నాటేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. అనంతరం ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై వాటి పరిష్కారమార్గాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కమిషనర్ కె.శ్రీహరితో పాటు కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.

పీజీ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 6: ఓయూ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంకామ్(ఐఎస్), ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్‌ఎంసీ తదితర కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 20లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు.రూ.300 అపరాధ రుసుంతో 27 వరకు చెల్లించవచ్చ న్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఒంటరిగా వెళ్తున్న మహిళ లే టార్గెట్..!

పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించిన బాధితులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 6: నిత్యం వందల సంఖ్యలో తిరిగే ప్రాంతం..కానీ ఆ సైకో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళలు, అమ్మాయిలనే టార్గెట్‌గా చేసుకుంటాడు.కాపు కాచుకొని కూర్చుంటాడు.. వెనుకాల వెళ్లి దాడి చేసి అక్కడి నుండి పరారైతాడు. ఆ సైకో నుంచి రక్షణ కల్పించాలని మంగళవారం బాధితులు పేట్‌బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. బాధితులు, స్థానికులు తెలిపిన ప్రకారం.. పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో సుచిత్ర చౌరస్తా నుంచి జీడిమెట్ల విలేజ్ గాంధీ విగ్రహం వరకు ఉన్న షాపింగ్‌మాల్స్‌లో పని చేసే మహిళలు, యువతులు నిత్యం ఉదయం, రాత్రి బైపాస్ రోడ్డుమార్గంలో నడుచుకుంటూ వెళ్తారు. రాత్రి 8.30 గంటలకు పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో జీడిమెట్ల విలేజ్‌కి చెందిన సుమారు 25 ఏండ్ల ఓ సైకో యువకుడు తన ద్విచక్ర వాహనంపై చక్కర్లు కొడుతూ నల్లజాకెట్, మొఖానికి మాస్క్, క్యాపు పెట్టుకొని ఒంటరిగా వెళ్తున్న వారిపై దాడికి పాల్పడి అక్కడి నుండి పరారైతాడు. దాదాపుగా 25 మంది బాధితులు దాడికి లోనయైన వారే ఉన్నట్లు తెలిపారు. గత రెండురోజుల కిందట బాధిత కుటుంబాలు రెక్కి నిర్వహించి సైకోను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. కాగా మంగళవారం బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తమ గోడును పోలీసులకు వివరించారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా.. బాధితులెవరూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయలేదని సమాధానం చెప్పడం గమనార్హం.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్,ఆగస్టు6: భార్యభర్తల మధ్య నెలకొన్న గొడవలతో భర్త మనస్థాపానికి గురై ఇంట్లో ఉరేసుకొని మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఏపీ పలనాడుకు చెందిన మనిరాజు చక్రవంశీవర్మ(28) బతుకు దెరువు కోసం గత కొన్నేండ్ల కిందట నగరానికి వలస వచ్చి ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాడు. కాగా, ఇటీవల ఇంట్లో భార్యభర్తల మధ్య నెలకొన్న గొడవలతో మనస్థాపం చెంది మంగళవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చదనం పరిశుభ్రతలో రాజీలేదు

జడ్సీ ఉపేందర్‌రెడ్డి

రహదారుల మధ్యలో సెంట్రల్ మీడియంలో గ్రీనలీపై సూచనలిస్తున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

మియాపూర్, ఆగస్టు 6 : ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల్లో పరిశుభ్రత– పచ్చదనం నిర్వహణపై రాజీలేదని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం అనుబంధ విభాగాల సిబ్బంది తగు కృషి చేసే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని బయోడైవర్సిటీ కూడలి, శిల్పారామం, గచ్చిబౌలి, ఇందిరానగర్, మస్జీద్‌బండ, కొత్తగూడ ప్రాంతాల్లో పారిశుద్ధ్య ఇంజినీరింగ్ , బయోడైవర్సిటీ విభాగాల అధికారులతో కలిసి జడ్సీ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా పరిసరాలను పారిశుద్ధ్య పనులను, సెంట్రల్ మీడియం, పాత్ హోల్స్‌లను పరిశీలించి మాట్లాడారు. ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారులు పచ్చదనంతో ఆహ్లాదంగా కనువిందు చేసేలా చర్యలు చేపట్టాలని జడ్సీ ఆదేశించారు. సెంట్రల్ మీడియంలో అధునాతన మొక్కలను నాటాలని, వాటి పరిరక్షణకు పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. రహదారులపై వర్షపు నీరు నిలిచే ప్రాంతాలకు తక్షణమే మరమ్మతులు పూర్తి చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. గ్రీన్‌వెస్ట్ రహదారుల పక్కన పేరుకుపోకుండా తొలగించాలని, విభాగాల వారీగా అధికారులు క్షేత్రస్థాయిలో తగు పర్యవేక్షణలను చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఈ శంకర్, డీడీ అనీల్‌కుమార్ తదితరులున్నారు.

అప్లికేషన్స్ ఆఫ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ ఎర్త్ సిస్టంపై వర్క్‌షాప్

దుండిగల్, ఆగస్టు 6: నగరశివారు, నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్ సమీపంలోని 'ఇన్‌కాయిస్'(భారతజాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం)లో మంగళవారం అప్లికేషన్స్ ఆఫ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ ఎర్త్ సిస్టంపై ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో), నేషనల్ రిమోట్‌సెన్సింగ్ సెంటర్ నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌కు భూ శాస్త్రాల మంత్రిత్వశాఖ సెక్రెటరీ డా.రవిచంద్రన్, మాజీ సెక్రెటరీ డా.శైలేశ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ వర్క్‌షాపునకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలు పరిశ్రమలకు చెందిన ప్రతినిధులతో పాటు పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఐడీయాదాన్, పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌కాయిస్ డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్, ఇన్‌కాయిస్ గ్రూపు డైరెక్టర్ డా.బాలకృష్ణన్ టీఎం.నాయర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హ్యాండ్లూమ్ వాక్

కార్వాన్, ఆగస్టు 6 : ఆగస్టు7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది లాగే ఈ సారి కూడా ప్రతి జిల్లాలో హ్యాండ్లూమ్ వాక్ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని నెక్లెస్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి చేనేత కార్మికులందరూ ర్యాలీగా వెళ్లి పీపుల్స్ ప్లాజాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ ఎక్స్‌పో, హ్యాండ్లూమ్ వాక్‌లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి చేనేత కార్మికుడితో పాటు పద్మశాలి కుల సోదరులందరూ పాల్గొనాలని అంబటి శ్రీనివాస్ కోరారు.

ఓల్డ్ బోయిన్‌పల్లిలో పార్కులను పరిశీలిస్తున్న జడ్సీ అపూర్వ చౌహాన్, డీసీ కృష్ణయ్య, అధికారులు

దుండిగల్ మున్సిపాలిటీలో కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ బాబుమోసెస్,కమిషనర్ సత్యనారాయణరావు

గోపన్‌పల్లిలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, శేరిలింగంపల్లి డీసీ రజనీకాంత్‌రెడ్డిలతో పాల్గొని ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రజలు భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు, అధికారులు

శేరిలింగంపల్లి/కేపీహెచ్‌బీ కాలనీ/మియాపూర్, ఆగస్టు 6 : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం తప్పనిసరని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లిలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, శేరిలింగంపల్లి డీసీ రజనీకాంత్‌రెడ్డిలతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి అవగాహన ర్యాలీ నిర్వహించారు. జీహెచ్ఎంసీ అధికారులు డీఈ విశాలాక్ష్మి, ఏఈ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

❖గచ్చిబౌలి డివిజన్ టీఎన్జీవోస్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మంగళవారం స్థానిక సమస్యలపై కాలనీవాసులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామీగౌడ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

❖దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో రెండవరోజు స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం కొనసాగింది. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని 28 వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బాబుమోసెస్ మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణరావు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

❖నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాం కుంట వద్ద నిజాంనేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం పలువురు వాకర్స్‌కు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, పలువురు కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

❖కేపీహెచ్‌బీ కాలనీ: దోమలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లోని కొలనులో గంబుషియా చేపలను వదిలారు. కార్యక్రమంలో ఎంటమాలాజీ అసిస్టేంట్ మహేందర్‌రెడ్డి, కాలనీవాసులు, సిబ్బంది ఉన్నారు.

❖దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు అన్నారు. మంగళవారం బాలాజీనగర్ డివిజన్‌లోని ఆంజనేయనగర్, ముస్కీపేట, చిత్తారమ్మనగర్‌లలో నిర్వహించిన దోమల నియంత్రణపై అవగాహన, వన మహోత్సవంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో యూబీడీ మమత, సీవో సురేశ్ స్థానిక నేతలు భాస్కర్‌రావు, శ్రీశైలం, రాజు, లక్ష్మీ, లత తదితరులు ఉన్నారు.

❖ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ఇంటి ఆవరణ, కాలనీలోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించుకోవాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాలనీలో మొక్కలను పంపిణీ చేశారు. యూబీడీ నాగరాజు, నేతలు నార్రా దేవేందర్‌రెడ్డి, సోపీ, స్థానికులు ఉన్నారు.

పార్కులను ఆహ్లాదకరంగా మార్చాలి: జడ్సీ

పార్కులలో చెత్తచెదారాన్ని తొలగించి ఆహ్లాదకరంగా మార్చాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి సర్కిల్ ఓల్డ్ బోయిన్‌పల్లిలో పార్కులను జడ్సీ పరిశీలించారు. ఆయా విభాగాల అధికారులతో కలిసి పార్కుల నిర్వాహణపై ప్రత్యేక దృష్టిని సారించాలని అధికారులకు సూచించారు. డీసీ కృష్ణయ్య. ఈఈ గోవర్ధన్, ఏఎంహెచ్‌వో మమత, యూబీడీ మేనేజర్, సిబ్బంది ఉన్నారు.

❖మియాపూర్ : మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాలో నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ అధికారులు కాలనీ వాసులతో కలిసి పాల్గొన్నారు. అధికారులు, కాలనీ వాసులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

❖స్వచ్ఛదనం– పచ్చదనంలో ప్రజలు భాగస్వాములు కావాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. డివిజన్‌లలో పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణపై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్ రామనరేశ్‌నగర్‌లో దోమల నివారణ అవగాహన ర్యాలీలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు తదితరులు

వివేకానందనగర్ డివిజన్‌లో పరిసరాలపై అవగాహన కార్యక్రమంలో కార్పొరేటర్ రోజాదేవిరంగారావు, అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లోని కొలనులో గంబూషియా చేపలను వదులుతున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

సమస్యల పరిష్కారానికి సంఘాలు కృషి చేయాలి

సంక్షేమ సంఘాలు స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించి రాజకీయాలకు అతీతంగా వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ శ్రీవివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గెలుపొందిన బొల్లు శ్రీనివాస్‌రావు కాలనీవాసులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ సబీహాబేగం ఆమె నివాసం కలిశారు. కార్యక్రమంలో తుంగం శ్రీనివాస్, రోణంకి జన్నాథం, సుదర్శన్, నవ్వులూరి రోశయ్య, శేషారావు, లక్ష్మణచారి, రామకృష్ణ, సూరిబాబు, చంద్రశేఖర్, నాగు, డి.నాగేశ్వరరావు, సత్యనారాయణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. *– అల్లాపూర్, ఆగస్టు 6*

విద్యార్థులు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి

పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని మేడ్చల్ ట్రాఫిక్ జోన్ ఏసీపీ వెంకట్‌రెడ్డి సూచించారు. మంగళవారం కొంపల్లిలో సెయింట్ ఆంథోనీ హైస్కూల్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చి బ్యాడ్జెస్ అందించారు. సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండి చదువులతోపాటు ఆటలపై మక్కువ చూపాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన వివిధ సంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందరరాజు, ప్రిన్సిపాల్ నరిశెట్టి సరిత, కరస్పాండెంట్‌లు వి.రవికుమార్, వరప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, రాంబాబు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. *– కుత్బుల్లాపూర్, ఆగస్టు 6*

చేనేత కళాకారులను ప్రోత్సహించాలి

చేనేత హస్త కళాకారులను ప్రోత్సహించేందుకు అందరూ వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలను ధరించాలని కళా సిల్క్ సొసైటీ ప్రతినిధి వికాస్ జైన్ కోరారు. మోతీనగర